క్లుప్తంగా

మోత్కూరులో డెంగీ కేసు నమోదు

మోత్కూరు: మోత్కూరు మున్సిపల్ కేంద్రంలో డెంగీ పాజిటివ్ కేసు నమోదైంది. మున్సిపల్ కేంద్రానికి చెందిన మారోజు అక్షిత స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతోంది. ఇటీవల ఆమె జ్వరం బారిన పడడంతో తల్లిదండ్రులు స్థానిక పీహెచ్‌సీకి తీసుకెళ్లగా బ్లడ్ శాంపిల్స్ సేకరించి జిల్లా ఆస్పత్రికి పంపించారు. దీంతో డెంగీ పాజిటివ్‌గా నిర్ధారణ జరిగిందని పీహెచ్‌సీ వైద్యాధికారి ఎం. హేమంత్‌కుమార్ తెలిపారు. ప్రస్తుతానికి అక్షిత కోలుకుందని, ఎలాంటి ఇబ్బంది లేదని పేర్కొన్నారు. సోమవారం డెంగీ బాధితురాలి కుటుంబ సభ్యులను మున్సిపల్ కమిషనర్ సి. శ్రీకాంత్ పరామర్శించారు.

నూతన కమిటీ ఎన్నిక

యాదగిరిగుట్ట: మండలంలోని శ్రీలక్ష్మీనరసింహస్వామి తాఫీ, సెంట్రింగ్ కార్మిక సంఘం నూతన కమిటీని సోమవారం జరిగిన ఆ సంఘం సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సంఘం అధ్యక్షుడిగా నాగపురి శ్రీను, ఉపాధ్యక్షుడిగా బండారి మల్లేష్, ప్రధాన కార్యదర్శిగా పబ్బాల రాజు, కోశాధికారిగా పబ్బాల నర్సింహ, సలహాదారుడిగా దొమ్మాట సంజీవను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో ముచ్చర్ల సత్యనారాయణ, కంబాల జహంగీర్, పబ్బాల స్వామి, బద్రీ సత్యం, నంద స్వామి, శారాసి ఉప్పలయ్య, వీరేశం, పారెల్లి నరేష్, ఎడ్ల మహేష్ తదితరులు పాల్గొన్నారు.

మొక్కలు నాటాలి


మొక్క నాటుతున్న మున్సిపల్ చైర్‌పర్సన్

భూదాన్‌పోచంపల్లి : ప్రతిఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలని మున్సిపల్ చైర్‌పర్సన్ చిట్టిపోలు విజయలక్ష్మీ శ్రీనివాస్ అన్నారు. సోమవారం పట్టణకేంద్రంలో నిర్వహించిన వన మహోత్సవం కార్యక్రమంలో ఆమె మొక్కలు నాటారు. కార్యక్రమంలో మున్సిపల్‌కమిషనర్ వీరారెడ్డి, మున్సిపల్ వైస్‌చైర్మన్ లింగస్వామి, కౌన్సిలర్లు మధు, దేవరాయ కుమార్ పాల్గొన్నారు.

వన మహోత్సవ ఏర్పాట్ల పరిశీలన

భువనగిరిటౌన్ : మున్సిపాలిటీ పరిధిలో మంగళవారం నిర్వహించనున్న వన మహోత్సవ కార్యక్రమ ఏర్పాట్లను సోమవారం మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు పరిశీలించారు. అనంతరం పలు వార్డులకు ఫాగింగ్ మిషన్లు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీజనల్ వ్యాధులు పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో నల్లమాస వెంకటేశ్వర్లు, మ జహా ర్, ఏజాజ్, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

క్రీడా సామగ్రి అందజేత

చౌటుప్పల్ : మండలంలోని దేవలమ్మ నాగారం జెడ్పీ ఉన్నత పాఠశాలకు సోమవారం హైదరాబాద్‌కు చెందిన పోలా సునీత -కిరణ్ దంపతులు రూ. 40వేల విలువ గల క్రీడా సామగ్రిని అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు గురువారావు , ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కె.నర్సింహా రెడ్డి, జెడ్పీహెచ్ఎస్ ఉపాధ్యాయురాలు శివజ్యోతి, ధనలక్ష్మి పాల్గొన్నారు. ప్రాథమికోన్నత పాఠశాల ఉపాధ్యాయురాలు నేలంటి నాగమణి తన కుమారుడు రాము పుట్టిన రోజును పురస్కరించుకొని సోమవారం విద్యార్థులకు స్టీలు గ్లాసులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు గంజి మారయ్య, ఉపాధ్యాయులు శ్రీదేవి, భద్రమ్మ, రమాదేవి, వసంత, జానకి, రమాశ్రీ, వేణు, బి.లలిత పాల్గొన్నారు.

కొనసాగుతున్న పోరుబాట

భువనగిరి రూరల్ : మండలంలోని బస్వాపురం గ్రామంలో సోమవారం సీపీఎం ఆధ్వర్యంలో చేపట్టిన పోరుబాట కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శివర్గ సభ్యుడు అన్నంపట్ల కృష్ణ, సీపీఎం గ్రామ శాఖ కార్యదర్శి నరాల చంద్రయ్య, మధ్యపురం బాల్ నర్సింహ, భాస్కర్, సత్యనారాయణ , శ్రీనివాస్ , తిరుపతి మహేష్ పాల్గొన్నారు.

ఆత్మకూరు(ఎం): మండలంలోని కూరెల్ల-రాఘవాపురం గ్రామాల మధ్య మూసీ వాగుపై శిథిలావస్థకు చేరిన బ్రిడ్జిని తొలగించి నూతన బ్రిడ్జిని నిర్మించాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు బొల్లు యాదగిరి, మండల కార్యదర్శి వేముల భిక్షం అన్నారు. సోమవారం సీపీఎం పోరుబాట కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో సీపీఎం గుండు వెంకటనర్సు, యాదయ్య, రాములు, ఐలయ్య, యాదిరెడ్డి, రాజమల్లు, సత్తయ్య, అంజయ్య పాల్గొన్నారు.

రామన్నపేట : మండలంలోని మునిపంపుల ప్రాథమిక ఆరోగ్యకేంద్రాన్ని సమోవారం సీపీఎం మండలకార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం పలువురు సీపీఎం నాయకులతో కలిసి పరిశీలించారు. ఆయనవెంట శ్రీనివాస్, జితేందర్, చంద్రశేఖర్, మైనొద్దిన్, నోముల రమేష్, బాషయ్య, యాదగిరి, సంధ్య, భరత్‌కుమార్, దినేష్, సందీప్ పాల్గొన్నారు.

వలిగొండ : సీపీఎం మండల కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన పోరుబాట కార్యక్రమంలో భాగంగా వెల్వర్తి రోడ్డు నుంచి పాత తహసీల్దార్ కార్యాలయం వెళ్లే దారిలో గల మురుగు కాలువలను పరిశీలించారు. కా ర్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి శ్రీనివాస్, నరసింహ, సత్తయ్య, వేముల లక్ష్మయ్య, నరేందర్, కవిత, యాకమ్మ, సురేష్, పర్వీన్ పాల్గొన్నారు.

- వీధుల్లో స్వైరవిహారం చేస్తున్న కుక్కలు
- పాదచారులు, వాహనదారులను వెంబడించి గాయపరుస్తున్న వైనం
- బయటికి వెళ్లాలంటేనే జంకుతున్న జనం
- కుక్కల బెడదను అరికట్టాలని వేడుకోలు

హడలెత్తిస్తున్న శునకాలు


గుంపులు గుంపులుగా సంచరిస్తున్న కుక్కలు

రాజాపేట : పట్టణం, పల్లె అనే తేడా లేకుండా వీధి కుక్కలు స్వైరవిహారం చేస్తున్నాయి. గుంపులు గుంపులుగా వీధుల్లో సంచరిస్తుండడంతో ప్రజలు బెంబేలెత్తుతున్నారు. చిన్న పిల్లలు, పెద్దలు, వృద్ధులు, ద్విచక్రవాహనదారులను వెంబడించి పరుగు పెట్టిస్తున్నాయి. దీంతో పిల్లలు మొదలుకుని పెద్దల వరకు ఇంటినుంచి బయటకు వెళ్లాలంటేనే జంకుతున్నారు. రాత్రి వేళల్లో రోడ్ల పదుల సంఖ్యలో సంచరిస్తూ రోడ్లపై వెళ్లే వారిపై దాడులు చేస్తుండడంతో వాహనాదారులు ప్రమాదాలకు గురవుతున్నారు. నిత్యం ఎవరో ఒకరు కుక్కకాటుకు గురవుతూనే ఉన్నా అధికారులు, పాలకులు పట్టించుకోవడం లేదని విమర్శలు వినిపిస్తున్నాయి. ఇదిలా ఉండగా.. గ్రామాల్లోని వ్యవసాయ బావులవద్ద కట్టేసిన పశువులు, లేగదూడలు, మేకలు, గొర్ల గుంపులపై దాడులు చేస్తున్నాయని పలువురు వాపోతున్నారు. చికెన్ దుకాణదారులు కోళ్ల వ్యర్థాలను ఆరుబయట వేస్తుండడంతో వీధికుక్కలు నిత్యం వాటిని తిని మాంసానికి అలువాటు పడుతున్నాయి. మాంసానికి అలువాటు పడిన కుక్కలు ప్రజలపై, మూగజీవాలపై దాడులు చేస్తున్నాయని పలువురు వాపోతున్నారు.

పదుల సంఖ్యలో బాధితులు

మండలంలో ప్రతి నెల పదుల సంఖ్యలో కుక్కకాటుకు గురవుతున్నారు. ఈ ఏడాది జనవరిలో 53 మంది, ఫిబ్రవరిలో 29, మార్చిలో 24, ఏప్రిల్‌లో 24, మేలో 36, జూన్ 38 మంది కక్కకాటుకు గురయ్యారు. గతేడాది 407 మంది వరకు కుక్కల దాడిలో గాయపడ్డారు. పాముకుంట, రేణికుంట గ్రామాల్లో ఒకేరోజు 10 మందిపై దాడులు చేసిన సంఘటనలున్నాయి. ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి కుక్కల బెడదను అరికట్టాలని పలువురు కోరుతున్నారు.

ఇబ్బందులు పడుతున్నాం



“ గుంపులు గుంపులుగా కుక్కలు సంచరిస్తుండడంతో ఇబ్బందులు పడుతున్నాం. ఇంటి నుంచి బయటకు వెళ్లాలంటేనే భయపడాల్సిన పరిస్థితి నెలకొంది. రాత్రి వేళల్లో వ్యవసాయ బావుల వద్దకు వచ్చి మూగజీవాలపై కూడా దాడులు చేస్తున్నాయి. కుక్కల నియంత్రణకు అధికారులు, పాలకు చర్యలు తీసుకోవాలని కోరుతున్నాం.

– స్వరణ్‌పాల్ సింగ్, రైతు, రాజాపేట

ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తా



“ గ్రామాల్లో వీధికుక్కలు పెరిగిపోయి దాడులకు పాల్పడుతున్నట్లు ఫిర్యాదులు వచ్చాయి. కానీ వాటిని నియంత్రించేందుకు మాకు ఎలాంటి అధికారాలు లేవు. వీధి కుక్కలు సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్తాను. కుక్కల సంతానోత్పతిని నియంత్రించేందుకు ప్రత్యేక బృందాలు ఉంటాయి వారి ద్వారా వీధికుక్కల సంతానాన్ని నియంత్రణ చేయొచ్చు.

– రామచంద్రారెడ్డి, పశు వైద్యాధికారి, రాజాపేట

గౌరెల్లి-భద్రాచలం హైవే భూ సేకరణకు సహకరించాలి


రైతుల భూ పత్రాలు పరిశీలిస్తున్న చౌటుప్పల్ ఆర్డీఓ శేఖర్‌రెడ్డి

భూదాన్‌పోచంపల్లి: గౌరెల్లి–భద్రాచలం హైవే భూసేకరణకు సహకరించాలని చౌటుప్పల్ ఆర్డీఓ శేఖర్‌రెడ్డి అన్నారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో గౌరెల్లి నుంచి భూదాన్‌పోచంపల్లి మీదుగా వలిగొండ వరకు చేపట్టిన 930పీ జాతీయరహదారి నిర్మాణంలో భూములు కోల్పోతున్న భీమనపల్లి, మెహర్‌నగర్ గ్రామాల రైతులతో సమావేశం నిర్వహించి వారి నుంచి అభ్యంతరాలు, అభిప్రాయాలను సేకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భీమనపల్లిలో 72 మంది రైతులకు చెందిన 23.07 ఎకరాలు, మెహర్‌నగర్‌లో 35 మంది రైతులకు చెందిన 8.07 ఎకరాల భూమిని జాతీయ రహదారి నిర్మాణంలో సేకరిస్తున్నామని తెలిపారు. దీనికి రైతులు స్పందిస్తూ తామంతా ఎకరం, రెండు ఎకరాల భూమి కల్గిన రైతులమని, రోడ్డుకు సాగు భూమి ఇచ్చి మేము ఎలా బతకాలని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం మార్కెట్‌లో ఎకరం సాగుభూమి కోటి రూపాయలకు పైగా ధర పలుకుతుందన్నారు. దానికి తగి నష్టపరిహారం ఇస్తేనే భూములు ఇస్తామన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీకాంత్‌రెడ్డి, సీనియర్ అసిస్టెంట్ సురేందర్ శర్మ, ఎంఆర్ఐ వెంకట్‌రెడ్డి, సాయికుమార్, మాజీ సర్పంచ్ కంటె రాములు పాల్గొన్నారు.

పౌష్టికాహారం తీసుకోవాలి


గర్భిణులకు న్యూట్రిషన్ కిట్టు అందజేస్తున్న సీడీపీఓ చంద్రకళ

యాదగిరిగుట్ట: గర్భిణులు పౌష్టికాహారం తీసుకోవాలని సీడీపీఓ చంద్రకళ, ఆర్య జనని రామకృష్ణ మఠంలో శిక్షణ నిపుణులు నిహారిక, యోగా నిపుణులు మాధవి అన్నారు. యాదగిరిగుట్ట పట్టణంలో సోమవారం ఆర్య జనని రామకృష్ణ మఠం ఆధ్వర్యంలో గర్భిణులకు నిర్వహించిన ఆరోగ్య శిక్షణ సదస్సులో పాల్గొని మాట్లాడారు. గర్భిణులు పౌష్టికాహారం తీసుకుని యోగా, ధ్యానం చేస్తుండాలన్నారు. అనంతరం న్యూట్రిషన్ కిట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో రచ్చ శ్రీనివాస్, అంగన్‌వాడీ సుపర్‌వైజర్ జంగమ్మ, కోఆర్డినేటర్ దశరథ తదితరులు పాల్గొన్నారు.

రిటైర్మెంట్ బెనిఫిట్స్ పెంచాలని ధర్నా


ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ఇంటి ఎదుట ధర్నా చేస్తున్న సీఐటీయూ, అంగన్‌వాడీ కార్యకర్తలు

యాదగిరిగుట్ట: అంగన్‌వాడీల రిటైర్మెంట్ బెనిఫిట్స్ పెంచాలని, సమ్మె కాలపు వేతనాలను ఇవ్వాలని డిమాండ్ చేస్తూ సీఐటీయూ ఆధ్వర్యంలో సోమవారం ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ఇంటి ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం మాట్లాడుతూ టీచర్లకు రూ.5లక్షలు, ఆయాలకు రూ.2లక్షల రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వాలన్నారు. అనంతరం విప్ ఐలయ్యతో సీఐటీయూ నాయకులు ఫోన్ ద్వారా మాట్లాడగా.. సీఎం రేవంత్‌రెడ్డికి ఉత్తరం రాసి, సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇవ్వడంతో ధర్నా విరమించారు. ధర్నాలో జిల్లా కార్యదర్శి సిలువేరు రామకుమారి, రమా, శోభ, సునిత, మాధవి, ప్రమీలా పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

‘ఉపాధి’ పనులపై సామాజిక తనిఖీ ప్రజావేదిక


సామాజిక తనిఖీ ప్రజావేదికలో పాల్గొన్న అధికారులు

గుండాల : మండల పరిధిలోని గ్రామాల్లో చేపట్టిన ఉపాధిహామీ పథకం ద్వారా చేపట్టిన పనులపై సోమవారం సామాజిక తనిఖీ ప్రజావేదిక నిర్వహించారు. 2023 – 24 వరకు రూ.4.82 కోట్ల పనులు చేసినట్లు అధికారులు తెలిపారు. ఇందులో రూ.4.52 కోట్లు కూలీలకు చెల్లించగా రూ.31.16 లక్షలు మెటీరియల్‌కు చెల్లించినట్లు పేర్కొన్నారు. మండలంలోని ఇద్దరు టీఏలకు రూ.9896 జరిమానా, ఒక ఫీల్డ్ అసిస్టెంట్‌కు రూ.1000 జరిమానా విధించినట్లు అడిషనల్ పీడీ సురేష్ తెలిపారు. నూనెగూడెం ఫీల్డ్ అసిస్టెంట్ సమావేశానికి హాజరు కాకపోవడంతో షోకాజ్ నోటీసులు ఇచ్చినట్లు తెలిపారు కార్యక్రమంలో అంబుడ్స్‌మెన్ వీరకుమార్, డీవీవో చండీరాణి, ఎస్ఆర్‌పి మౌనిక, ఎంపీడీవో ఎ.దేవిక, ఏపీవో ఇమ్మాన్యుయల్, టీఏలు, ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

అక్రమ అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరు


బొమ్మలరామారం : పోలీసుల అదుపులో విద్యార్థి సంఘాల నాయకులు

అడ్డగూడూరు : అక్రమ అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరని ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ఉప్పుల శాంతి కుమార్ అన్నారు. సోమవారం తలపెట్టిన సచివాలయం ముట్టడికి తరలివెళ్లకుండా మండలానికి చెందిన ఏఐఎస్ఎఫ్ నాయకులను పోలీసులు ముందస్తుగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అరెస్టయిన వారిలో చెరుకు శివరాజ్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థి సంఘాల నాయకుల అరెస్టు

భూదాన్‌పోచంపల్లి : డీఎస్సీ వాయిదా వేయాలని డిమాండ్ చేస్తూ పలు రాజకీయ, యువజన, విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో సోమవారం చేపట్టిన చలో హైదరాబాద్ కార్యక్రమానికి తరలివెళ్లకుండా మండలానికి చెందిన పలువురు బీఆర్ఎస్ యువజన, విద్యార్థి సంఘాల నాయకులను పోలీసులు ముందస్తు అరెస్ట్ చేశారు. అరెస్టయినవారిలో బీఆర్ఎస్ యువజన విభాగం నియోజకవర్గ అధ్యక్షుడు చిల్వేరు శేఖర్, మాజీ అధ్యక్షుడు చింతకింది కిరణ్, మండల అధ్యక్షుడు కల్యాకొరి శ్రీకాంత్, పట్టణ అధ్యక్షుడు ప్రభాకర్ పాల్గొన్నారు.

బొమ్మలరామారం : సెక్రటేరియట్ ముట్టడికి తరలివెళ్లకుండా మండలానికి చెందిన బీఆర్ఎస్వీ నాయకులను పోలీసులు సోమవారం ముందస్తు అరెస్ట్ చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు ధీరావత్ బాల్‌సింగ్ నాయక్, కొంద్ర సాయి కుమార్, బీఆర్ఎస్ పార్టీ యూత్ ప్రధాన కార్యదర్శి మనుక రాజు యాదవ్, నిఖిల్ గౌడ్, వెంకటేష్,ధీరావత్ లక్ష్మన్, మేతే మధు ఉన్నారు.

మోత్కూరు : డీఎస్సీ, గ్రూప్–2 పరీక్షలను వాయిదా వేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం తలపెట్టిన చలో హైదరాబాద్‌కు తరలివెళ్లకుండా మండలానికి చెందిన బీఆర్ఎస్ మున్సిపల్ యూత్ అధ్యక్షుడు కంచర్ల క్రాంతికుమార్‌రెడ్డిని పోలీసులు ముందస్తుగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అనంతరం సొంత పూచికత్తుపై విడుదల చేశారు.

అంగన్‌వాడీ కేంద్రాల్లో ‘అమ్మ మాట – అంగన్‌వాడీ బాట’


భూదాన్‌పోచంపల్లి : ర్యాలీ నిర్వహిస్తున్న అంగన్‌వాడీ సిబ్బంది


ఆత్మకూరు(ఎం) : సర్వేపల్లిలో అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్న అంగన్‌వాడీ సిబ్బంది

భువనగిరి రూరల్ : మండలంలోని చందుపట్ల అంగన్‌వాడీ కేంద్రంలో సోమవారం అమ్మ మాట – అంగన్‌వాడీ బాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో ర్యాలీ నిర్వహించి అవగాహన కల్పించారు. కార్యక్రములో ఉపాధ్యాయులు సాంబశివ, యాదగిరి, దశరథ, శ్రీను, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి, నర్సిరెడ్డి, అంగన్‌వాడీ టీచర్ల దంతూరి భాగ్యలక్ష్మి పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి : పట్టణ కేంద్రంలోని మహామ్మాయి కాలనీలోని అంగన్‌వాడీ కేంద్రం ఆధ్వర్యంలో సోమవారం అమ్మమాట – అంగన్‌వాడీ బాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కాలనీలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఐసీడీఎస్ సూపర్‌వైజర్ పద్మ మాట్లాడుతూ 3 నుంచి 5 సంవత్సరాలలోపు వయస్సు కల్గిన పిల్లలందరినీ అంగన్‌వాడీ కేంద్రాలకు పంపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రాంరెడ్డి, అంగన్‌వాడీ టీచర్ కవిత పాల్గొన్నారు.

ఆత్మకూరు(ఎం): మండలంలోని సర్వేపల్లి గ్రామంలో సోమవారం అమ్మ మాట–అంగన్‌వాడీ బాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మోత్కూరు ప్రాజెక్టు ఐసీడీఎస్ సూపర్ వైజర్ జ్యోతి మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాలకు పిల్లలను పంపించాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ అండాలు తదితరులు పాల్గొన్నారు.

అంబాలలో..

గుండాల : మండలంలోని అంబాల గ్రామంలో అమ్మ మాట – అంగన్‌వాడీ బాట కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో ర్యాలీ నిర్వహించి 3 నుంచి 5 సంవత్సరాల వయస్సు లోపు పిల్లలను అంగన్‌వాడీ కేంద్రాల్లో చేర్పించాలని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎలుగు లింగయ్య, అంగన్‌వాడీ టీచర్లు కూరపాటి భాగ్యలక్ష్మి, వసుమతి, ఏఎన్ఎం డీ.దేవేంద్ర పాల్గొన్నారు.

వేములకొండలో ..

వలిగొండ : మండలంలోని వేములకొండ గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రం –3 ఆధ్వర్యంలో సోమవారం అమ్మమాట – అంగన్‌వాడీ బాట కార్యక్రమాన్నినిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. రెండు సంవత్సరాలు నిండిన చిన్నారులను అంగన్వాడీ కేంద్రంలో చేర్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సైదులు, అంగన్‌వాడీ టీచర్లు సువర్ణ, ఆగమ్మ, వెంకటేశ్వరమ్మ, వైద్య ఆరోగ్య సిబ్బంది వినోద, సుష్మిత, అండాలు, కృష్ణవేణి, సూర్యకళ తదితరులు పాల్గొన్నారు.

ముదిరాజ్ కులస్తులను బీసీ ‘ఏ’లో చేర్చాలి


రామన్నపేట : తహసీల్దార్‌కు వినతిపత్రం ఇస్తున్న ముదిరాజ్ మహాసభ నాయకులు

భూదాన్‌పోచంపల్లి : ముదిరాజ్‌లను బీసీ–ఏలో చేర్చాలని తెలంగాణ ముదిరాజ్ మహాసభ జిల్లా ఉపాధ్యక్షుడు శెట్టి శ్రీనివాస్ అన్నారు. సోమవారం పట్టణ కేంద్రంలోని నేతాజీ చౌరస్తాలో ముదిరాజ్ మహాసభ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయంలో డిటీ నాగేశ్వర్‌రావుకు వినతిపత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో మత్స్యశాఖ జిల్లా డైరెక్టర్ చెక్క వెంకటేశ్, ముదిరాజ్ మహాసభ మండల అధ్యక్షుడు గుండ్ల భాస్కర్, సహదేవ్, యాదగిరి, వనం అశోక్, చింతల యాదగిరి, గుండ్ల దర్శన్, అశోక్, శ్రీకాంత్, రాజు, పరశురాం, రాంచంద్రం, రామకృష్ణ, చెక్క బస్వరాజ్, వనం శ్రీనివాస్ పాల్గొన్నారు.

రామన్నపేట : ముదిరాజ్ కులస్తులను బీసీ ఏలో చేర్పించాలని కోరుతూ మత్స్యసొసైటీ జిల్లాడైరెక్టర్ బైరబోయిన నర్సింహ ఆధ్వర్యంలో ముదిరాజ్ మహాసభ నాయకులు సోమవారం తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో నాయకులు కర్రె రమేష్, కందుల హన్మంత్, గన్నెబోయిన విజయభాస్కర్, నూతి రమేష్, అంకిరెడ్డి యాదయ్య, తెడ్ల బొర్రయ్య పాల్గొన్నారు.

హామీలు అమలు చేయాలి

మోటకొండూర్: ముదిరాజ్‌లకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని ముదిరాజ్ సంఘం మహాసభ జిల్లా అధ్యక్షుడు కొల్పుల హరినాథ్ డిమాండ్ చేశారు. సోమవారం ముదిరాజ్ సంఘం నాయకులతో కలిసి వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బోయిని ఝాన్సీ, ఎల్లేష్, భువనగిరి ఎల్లయ్య, గిరిబోయిన మల్కయ్య, మానెగల్ల విక్రమ్, పేరబోయిన కార్తీక్, భిక్షపతి ఉన్నారు.

ఆధ్యాత్మికతతో మానసిక ప్రశాంతత

యాదగిరిగుట్ట రూరల్: ఆధ్యాత్మికతతో మానసిక ప్రశాంతత కలుగుతుందని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అన్నారు. మండలంలోని సైదాపురం గ్రామంలో శ్రీ వీరభద్ర స్వామి వారి ఆలయంలో సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ శారాజీ శ్రీనివాస్, ఎరుకల హేమేందర్ గౌడ్ పాల్గొన్నారు.

మూఢ నమ్మకాలకు వ్యతిరేకంగా పోరాడాలి

భువనగిరి టౌన్: మూఢ నమ్మకాలకు వ్యతిరేకంగా పోరాడాలని ఎస్ఎఫ్ఐ మాజీ రాష్ట్ర అధ్యక్షుడు కల్లూరి మల్లేశం అన్నారు. సోమవారం ఎస్ఎఫ్ఐ శిక్షణ తరగతుల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. అనంతరం శాస్త్రీయ ఆలోచనలపై విద్యార్థులకు పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మాజీ రాష్ట్ర అధ్యక్షుడు బుర్రి ప్రసాద్, చింతల శివ, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు వేముల నాగరాజు, కాసుల నరేష్, ఈర్ల రాహుల్, జిల్లా కమిటీ సభ్యులు శ్రీనివాస్ ,ఉదయ్ ,జగన్, ఉదయ్, కార్తీక్ నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

మెరుగైన వైద్య సేవలందించాలి

ఆత్మకూరు(ఎం): ప్రజలకు మెరుగైన వైద్య సేవలందించాలని జిల్లా ఉప వైద్యాధికారి యశోద అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆమె తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పలు రికార్డులను పరిశీలించారు. ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకునే విధంగా గ్రామస్తులకు అవగాహన కల్పించాలని సూచించారు. ఆమె వెంట చౌటుప్పల్ డివిజన్ వైద్య, విద్య ప్రొగ్రామ్ అధికారి వసంతకుమారి, డాక్టర్ విలియంకేరి, సీహెచ్ఓ కరుణాకర్ పాల్గొన్నారు.

నోట్‌బుక్స్, పెన్నుల పంపిణీ

మోత్కూరు : మున్సిపల్ కేంద్రంలోని గాంధీనగర్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు ఎమ్మెల్యే మందుల సామేల్ జన్మదిన వేడుకలను పురస్కరించుకుని మెంట నగేష్ సమకూర్చిన నోట్‌బుక్స్, పెన్నులు, షూను సోమవారం మున్సిపల్ చైర్‌పర్సన్ గుర్రం కవిత అందజేశారు కార్యక్రమంలో కౌన్సిలర్ కూరెళ్ల కుమారస్వామి, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు అవిశెట్టి అవిలుమల్లు, పట్టణ అధ్యక్షుడు గుండగోని రామచంద్రు గౌడ్, పాఠశాల చైర్మన్ మంగమ్మ, శ్రీరాములు, నర్సింహ, శ్రీశైలం, యాదయ్య, పక్కీరు, యాదగిరి, నరేష్ పాల్గొన్నారు.

భోజన ప్లేట్లు..

రామన్నపేట : మండలంలోని కక్కిరేణి ప్రాథమిక, ఉన్నత పాఠశాల విద్యార్థులకు బెస్ట్‌సేవా సొసైటీ ఆధ్వర్యంలో పీకే మెహర్(యూఎస్ఏ) సహకారంతో సోమవారం అంగన్‌వాడీ పిల్లలకు మధ్యాహ్న బోజన పేట్లు, స్టేషనరీ సామగ్రి , ఆట వస్తువులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో సేవా సంస్థ వ్యవస్థాపకుడు బుక్కా ఈశ్వరయ్య, బెస్ట్ సేవా సొసైటీ చైర్మన్ కర్నాటి వెంకటేశ్వర్లు, ఆర్గనైజర్ వేముల సైదులు, ప్రధానోపాధ్యాయులు హనుమంతరావు, రాజన్‌బాబు, భద్రయ్య, గణేష్, గోపాల్‌రెడ్డి, క్రిష్ణ, రాజు, రమేష్, శివకుమార్, స్వప్న, గోవర్ధనమ్మ, యశోద, ఉమ తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రాలకు ఫర్నిచర్ బహూకరణ

బొమ్మలరామారం : మండలంలోని మర్యాల గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రాలకు మాజీ ఎంపీటీసీ కుర్మిండ్ల అనితాఈశ్వర్ గౌడ్ సోమవారం 10వేల విలువైన ఫర్నిచర్‌ను అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు చీర గణేష్, సంగిరాజు, మచ్చ శ్రీనివాస్ గౌడ్,వరుగంటి బాలస్వామి, గువ్వ సతీష్, మహేష్, అద్దమడుగు గణేష్,సంగి ఉపేందర్,కీసరి అనిల్, మెరుగు చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు సన్మానం


సన్మానిస్తున్న మున్సిపల్ చైర్మన్ రాజు

చౌటుప్పల్ : మున్సిపాలిటీ పరిధిలోని తాళ్లసింగారం గ్రామంలోని ప్రాథమిక పాఠశాల నుంచి బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులు కంచర్ల హర్షవర్ధన్ రెడ్డి, రేగట్టే రాజిరెడ్డిలను సోమవారం పాఠశాల ఆవరణలో సన్మానించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు కౌన్సిలర్ బత్తుల రాజ్యలక్ష్మి, గ్రామ మాజీ సర్పంచ్ సుర్వి నర్సింహ, అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ మంజుల, కృష్ణ, భాస్కర్‌రెడ్డి, గణేష్, కృష్ణ, నర్సింహ, అంజయ్య, రాజు, వెంకటేష్, శ్యాంప్రసాద్ పాల్గొన్నారు.

సాంకేతిక పరిజ్ఞానంతో అధిక ప్రయోజనాలు

చౌటుప్పల్: సాంకేతిక పరిజ్ఞానంతో అధిక ప్రయోజనాలు చేకూరతాయని మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు అన్నారు. మున్సిపాలిటీ కేంద్రంలోని 16వ వార్డులో ఏర్పాటు చేసిన ఆటోమెటిక్‌గా సెన్సార్‌తో ఆన్ ఆఫ్ అయ్యే స్టార్టర్‌తో నడిచే బోరు మోటార్‌ను సోమవారం ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో కమీషనర్ వెంకటేశ్వరనాయక్, డీఈ రాములు, సీడీఎంవో శైలజ, శోభారాణి, వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం కౌన్సిలర్ ఎండి.బాబాషరీఫ్, నాయకులు చిక్క నర్సింహ్మా, దండ అరుణ్‌కుమార్, బొడిగె బాలకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

డిప్యూటీ తహసీల్దార్‌ను సస్పెండ్ చేయాలి


మౌనం పాటిస్తున్న ఉద్యోగులు

మోత్కూరు : కామారెడ్డి జిల్లా తాడ్వాయి మండలం తహసీల్దార్ కార్యాలయంలో రికార్డ్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్న తెడ్డు ప్రసాద్ ఆత్మహత్యకు చేసుకోవడానికి కారణమైన డిప్యూటీ తహసీల్దార్‌ను సస్పెండ్ చేయాలని డి పూర్వ వీఆర్ఏ హక్కుల సాధన సమితి రాష్ట్ర కో చైర్మన్ దాసరి వీరన్న డిమాండ్ చేశారు. సోమవారం మోత్కూరు తహసీల్దార్ కార్యాలయం వద్ద ప్రసాద్ ఆత్మహత్యకు సంతాపంగా రెండు నిమిషాలు మౌనం పాటించారు. కార్యక్రమంలో కార్యాలయం సిబ్బంది మాదాసు నర్సింహ , బుంగ చరణ్‌రాజ్, ఈదుల బాలస్వామి, మౌనిక, మమత, శంకరయ్య, కొంద్ర నర్సింహ, కిష్టయ్య, స్వామి పలువురు ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

అంగన్‌వాడీ టీచర్లు, ఆయా పోస్టులను భర్తీ చేయాలని వినతి

భువనగిరిటౌన్ : ఖాళీగా ఉన్న అంగన్‌వాడీ, ఆయా పోస్టులను భర్తీ చేయాలని కోరుతూ పీసీసీ ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్‌కుమార్ సోమవారం హైదరాబాద్‌లో శిశు సంక్షేమ శాఖ కమిషనర్ నిర్మల కాంతి వెస్లీని కలిసి వినతిప త్రం అందజేశారు. కార్యక్రమంలో పట్టణ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు పడిగెల ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ బిల్లులు చెల్లించాలని..

ఆలేరురూరల్ : ఉపాధి హామీ కూలీల పెండింగ్ బిల్లులు చెల్లించాలని కోరుతూ వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షుడు బొమ్మకంటి లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో సోమవారం ఎంపీడీఓ సత్యేంద్రప్రసాద్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో పాల్, మిట్ట భిక్షపతి, చెక్కిల నాగులు, గౌరమ్మ, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

పాసు పుస్తకాలు ఇవ్వాలి

భువనగిరి రూరల్ : మండంలోని హన్మాపురం గ్రామంలోని సర్వే నంబరు 87 లోని 15 ఎకరాల 12 గుంటల భూమిని సేద్యం చేసుకుంటున్న ఎస్సీ కుటుంబాలకు పట్టాదారు పాసు పుస్తకాలు ఇవ్వాలని కోరుతూ తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి కొండమడుగు నర్సింహ, సింగిల్ విండో డైరెక్టర్ దయ్యాల నర్సింహ, పలువురు సాగు దారులు సోమవారం తహసీల్దార్ అంజిరెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మూడుగుల ఉపేందర్, మైసమ్మ, లక్ష్మయ్య, అండాలు, నరసింహ, బంగారి, లింగమ్మ, నరసమ్మ, లింగయ్య, స్వామి, పెంటమ్మ, నరసమ్మ, రాజు, మహేష్ పాల్గొన్నారు.

ట్రిబుల్‌ఆర్ బాధితులను ఆదుకోవాలి

బొమ్మలరామారం(తుర్కపల్లి) : తుర్కపల్లి మండలంలోని దత్తాయిపల్లి గ్రామంలోని ట్రిబుల్‌ఆర్ భాదిత రైతులను ఆదుకోవాలని కోరుతూ మాజీ ఎంపీటీసీ గిద్దె కర్ణాకర్ ఆధ్వర్యంలో సోమవారం తహసీల్దార్ దేశ్యా నాయక్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు బాధిత రైతులు తదితరులు పాల్గొన్నారు.

విద్యుదాఘాతంతో పాడి గేదె మృతి

రాజాపేట : మండలంలోని బొందుగుల గ్రామానికి చెందిన రైతు జూలకుంట శ్యాంసుందర్‌రెడ్డికి చెందిన పాడి గేదె ప్రమాదవశాత్తు సోమవారం విద్యుత్ షాక్‌తో మృతిచెందింది. తన వ్యవసాయ బావివద్ద మేత మేస్తుండగా ప్రమాదవశాత్తు మృతి చెందినట్లు రైతు తెలిపారు.

నజీరొద్దీన్‌కు నివాళి

రాజాపేట : మండలంలోని రఘునాథపురం ఉన్నత పాఠశాలకు చెందిన అంటెండర్ నజీరొద్దిన్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. సోమవారం పాఠశాల ఆవరణలో ఆయన చిత్రపటానికి ఉపాధ్యాయులు, విద్యార్థులు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శివరామకృష్ణ, అపర్ణ, శ్రీనివాసాచారి, సత్యనారాయణ, వెంకటేశ్వర్లు, జయప్రద తదితరులు పాల్గొన్నారు .

ఆర్థికసాయం అందజేత

రాజాపేట: మండలంలోని రఘునాథపురం ఉన్నత పాఠశాలకు చెందిన 1989–90 బ్యాచ్ పదవతరగతి పూర్వ విద్యార్థి తుంగ శ్రీనివాస్ ఇటీవల మృతి చెందాడు. ఆ బ్యాచ్ పూర్వ విద్యార్థులు సోమవారం రూ. 16వేల ఆర్థికసాయాన్ని మృతుడి కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

యాదగిరిగుట్ట రూరల్: మండలంలోని మల్లాపురం గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన గడసంతల నర్సింహులు కుటుంబాన్ని సోమవారం బీఆర్ఎస్ మండల అధ్యక్షులు కర్రె వెంకటయ్య పరామర్శించారు. అనంతరం మృతుడి కుటుంబానికి రూ.5వేల ఆర్థికసాయాన్ని అందజేశారు. కార్యక్రమంలో దుద్దురు రాజు, కర్రె చంద్రశేఖర్, భరత్, కర్రె మధు, సంపత్ పాల్గొన్నారు.

అపరిచిత వ్యక్తులకు పన్నులు చెల్లించొద్దు

మోత్కూరు : మోత్కూరులోని పురపాలక సంఘం కార్యాలయానికి సంబంధించి ఇంటి, నల్లా , ట్రేడ్ లైసెన్సు పన్నులను అపరిచిత వ్యక్తులకు చెల్లించొద్దని మున్సిపల్ కమిషనర్ సి.శ్రీకాంత్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. అపరిచిత వ్యక్తుల నుంచి పన్ను కట్టమని ఫోన్ కాల్స్ వస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు.

ఫిలిం సిటీ ఏర్పాటు ప్రకటనపై హర్షం

సంస్థాన్ నారాయణపురం: రాచకొండలో ఫిలింసిటీ ఏర్పాటు చేస్తామని సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటించడంపై పలువురు కాంగ్రెస్ నాయకులు సోమవారం హర్షం వ్యక్తం చేశారు. హర్షం వ్యక్తం చేసిన వారిలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఏపూరి సతీష్, కరెంటోత్ శ్రీనివాస్, నయాంషరీఫ్, కొన్‌రెడ్డి నర్సింహ, జక్కడి బాల్‌రెడ్డి, రాచకొండ రమేష్, కృష్ణ, నాగరాజు, యాదయ్య, గోపాల్ ఉన్నారు.